
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం 11
డిసెంబర్ 2024



## డిసిసిబి డైరెక్టర్ ను పరామర్శించిన డాక్టర్ మట్టా



# ప్రభుత్వానిదే బాధ్యత!



### విదేశాల్లో ప్రభుత్వమే మీకు ఉద్యోగం ఇప్పిస్తుంది
### వెల్డర్లు, ఎలక్ట్రీషియన్ అయినా ఫర్వాలేదు
### విదేశాల్లో ఉద్యోగాలు చేయాలనుకునే వారికి వారధిగా టాంకాం
### హాస్పిటాలిటీ రంగంలో, నర్సింగ్ కోర్సు చేసిన వారికి జర్మనీ, జపాన్‌లలో ఉద్యోగాలు

తెలంగాణలోని నిరుద్యోగులకు విదేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తూ తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ బాసటగా నిలుస్తోంది. గతంలో ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లేందుకు ఏజెంట్లను ఆశ్రయించి నగదు సమర్పించుకోవాల్సి వచ్చేది. ఈ ప్రక్రియ ద్వారా గతంలో ఎందరో మోసపోయిన విషయాన్ని ప్రభుత్వం గుర్తించి 2015లో టాంకాంను ఉపాధి కల్పనాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసింది. అంతే కాకుండా ఉద్యోగాల సాధించేందుకు కావాల్సిన నైపుణ్యాలను కూడా నేర్పిస్తున్నారు ఈ టాంకాం అధికారులు.

జపాన్, జర్మనీ దేశాల్లో హాస్పిటల్? రంగంలో, నర్సింగ్ కోర్సు చేసిన వారికి ఉద్యోగాలు భారీగా లభిస్తున్నాయి. వెల్డర్లు, ఎలక్ట్రీషియన్లకు సైతం ఆయా దేశాల్లో డిమాండ్ ఉంది. బిల్డింగ్? కన్‌స్ట్రక్షన్ వర్క్, డ్రైవింగ్, డెలివరీ బాయ్స్ వంటి రంగాల్లో ఈ ఉద్యోగాలకు కూడా భారీగా డిమాండ్ ఉంది. స్వదేశంలోని నిరుద్యోగులకు విదేశాల్లోని ఉద్యోగాల కోసం పూర్తి వివరాలతో టాంకాం యాప్‌ను అందుబాటులో ఉంచింది.

గూగుల్ ప్లేస్టోర్ నుంచి టాంకాం యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని తమ విద్యార్హతల మేరకు ఏఏ దేశాల్లో ఎలాంటి ఉద్యోగాలు ఉన్నాయో తెలుసుకోవచ్చు. తమ విద్యార్హతలను యాప్‌లో ఎంటర్? చేసి ఉద్యోగం కోసం సంబంధిత అధికారుల నుంచి వారి సహకారం తీసుకోవచ్చు.

ప్రభుత్వ సహకారం ఇలా : నిరుద్యోగులకు విదేశాల్లో ఉద్యోగాలు కల్పించే ఉద్దేశంతో టాంకాం పలు దేశాలతో ఒప్పందం(ఏంఓయూ) కుదుర్చుకుంది. హైదరాబాద్‌లోనే ప్రభుత్వం - మిగతా3లో

## అవినీతి,అక్రమాలకు సత్తుపల్లి మున్సిపాలిటీ
## పనులు చేయకుండానే బిల్లులు డ్రా



7

అవినీతి అక్రమాలకు సత్తుపల్లి మున్సిపాలిటీ పాల్పడుతుందని,పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నారావు అధ్యక్షతన మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజల రాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజలు కూర్చునేందుకు బల్లలు వేయకుండానే రు..9.5 లక్షల బిల్లు ఓ మహిళ పేరు మీదుగా డ్రా చేసుకున్నారు. గట్టిగా అడిగితే 150 బల్లలు మాత్రమే వేసి ఒక బల్ల ఖరీదు మార్కెట్లో 1700 నుంచి 2300 వరకు ఉండగా వీళ్ళు మాత్రం 6300 రూపాయలను డ్రా చేసుకున్నారు. ఎవరైనా పని పూర్తయిన తర్వాత ఎంబిల ద్వారా బిల్లు పెట్టుకుంటారు. కానీ అన్నిటికంటే వీరుద్దంగా ముందే డబ్బులు డ్రా చేసుకోవడం అవినీతికి జరిగిందంటానికి నిదర్శనం. మున్సిపాలిటీలో ఎవరు బిల్ చేశారని

## ధైర్యమే విజయానికి తొలిమెట్టు

4



# ప్రభుత్వానిదే బాధ్యత!

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ నిరుద్యోగుల కోసం విదేశీ ఉద్యోగాల స్కిల్ టెస్టింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. కరీంనగర్ ప్రభుత్వ ఐటీఐ, నిజామాబాద్ జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో సెంటర్లను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని ఉపాధికల్పనాధికారి కార్యాలయాల్లో ఈ విషయమై అధికారులు అభ్యర్థులకు సహాయ సహకారాలు అందిస్తుండటం విశేషం.
ఇప్పటి వరకు జపాన్, జర్మనీ, యూఎస్ఏ, ఇజ్రాయెల్, యూకే, న్యూజిలాండ్, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాలతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ఆయా దేశాల అవసరాల దృష్టిలో ఉంచుకుని ఉద్యోగాలు కల్పిస్తున్నారు. ఇప్పటి వరకు ఇజ్రాయెల్ దేశంలో 351 మంది, యూఎస్ఏ, యూకే, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, కెనడా దేశాల్లో 124 మంది, జపాన్‌లో 32 మంది, జర్మనీలో 37 మంది, ఉద్యోగాలు పొందడం మంచి పరిణామం. విదేశాల్లో సులభంగా ఉద్యోగాలు సాధించేందుకు ముందస్తుగా ట్రైనింగ్? క్లాసులను నిర్వహిస్తున్నారు.
విదేశాల్లో ఉద్యోగాలు చేయాలనుకునే వారికి టాంకాం ఒక వంతెన లాగా పనిచేస్తుంది. యాప్‌ను చూస్తే టాంకాం పూర్తి సమాచారాన్ని ఇట్టే పొందవచ్చు. యాప్‌లో తమ విద్యార్హతలను అప్‌లోడ్ చేసి ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రత్యక్షంగా తమను సంప్రదించిన కూడా వారి ఎడ్యూకేషన్?ను బట్టి స్కిల్స్?ను పెంపొందించేందుకు ట్రైనింగ్? కల్పిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సహకారాన్ని అభ్యర్థులు వినియోగించుకోవాలి –షబ్నం, టాంకాం రాష్ట్ర నోడల్ అధికారిణి

## బంగ్లాదేవ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను అడ్డు కోవాలి

**హ్యూమన్ రైట్స్ సొసైటీ సదస్సులో వక్తలు .**

**హైదరాబాద్ :** బంగ్లాదేశ్లో హిందువులపై గత ఆగస్టు నెలనుంచి ఇప్పటి వరకు నాలుగు సార్లు దాడులు జరిగాయాని హోంశాఖ మాజీ కార్యదర్శి పద్మనాభయ్య అన్నారు. భారీయులపై జరుగుతున్న దాడులపై ప్రధానిమోదీ అమెరికాతోపాటు ఇతర దేశాలతో మాట్లాడి దానికి పరిష్కారం చూపాలన్నారు. హ్యూమన్ రైట్స్ సొసైటీ ఆధ్వర్యంలో 'ఇంటరాక్షన్ ఆఫ్ ఎమినెంట్ ఆన్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ హిందూస్ ఇన్ బంగ్లాదేశ్' అ.నే అంశంపై హోటల్ టూరిజం ప్లాజాలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశానికి సుప్రీంకోర్టు న్యాయవాది సోషల్ యాక్టివిస్ట్ మౌనికా అరోరాతోపాటు పలువురు మాజీ ఐఏఎస్, ఐపీస్ అధికారులు హాజరై మాట్లాడారు. న్యాయవాది మౌనికా అరోరా మాట్లాడుతూ హిందులపై జరుగుతున్న దాడులపై హిందువులంతా గళం విప్పాలన్నారు. ఈ దాడులను అడ్డు కోవడానికి భారత్ చొరవ చూపాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు.సదస్సులో పలువురు ఐఏఎస్,ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు

## సిద్దిపేట కోమటి చెరువు ప్రాంతం కొలువుదిరనున్న తిరుపతి వెంకటేశుడు

**సిద్దిపేట :** సిద్దిపేట లో టిటిడి వెంకన్న ఆలయం తిరుపతి వెళ్లిన హరీష్ రావు టి టి డి చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిశారు. వచ్చే టిటిడి పాలకమండలి సమావేశం లో ఆమోదించాలని టీటిడి చైర్మన్ కోరిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సానుకూలంగా స్పందించి, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చీఫ్ ఇంజనీర్ మరియు, సంబందిత అధికారులను ఆదేశించిన చైర్మన్ బిఆర్ నాయుడు, కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలిచే తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సిద్దిపేట లో కొలువు దిరనుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. మంగళవారం నాడు తిరుపతి వెళ్లిన హరీష్ రావు నూతనంగా ఏర్పాటు అయినా బోర్డు చైర్మన్ బి ఆర్ నాయుడు కలసారు సిద్దిపేట కోమటి చెరువు ప్రాంతం లో తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో తలపెట్టిన శ్రీ వెంకటేశ్వర దేవాలయ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఆలయ నిర్మాణం కొరకు సిద్దిపేట కోమటి చెరువు ప్రాంతం లో 5ఎకరాల 10 గుంటల స్థలాన్ని మంజూరు చేశామని చెప్పారు. గతం లోనే టిటిడి ఇంజనీరింగ్ అధికారులు, స్థపతి పర్యటించి ఆలయ నిర్మాణానికి అవసరం అయిన స్థలాన్ని పరిశీలించారు. దానికి అనుగుణంగా ఆలయ నిర్మాణ నమునా, డిజైన్స్ ను రూపొందించారని చైర్మన్ వివరించారు. తిరుపతి వెంకటేశ్వర స్వామి అంటే ప్రజలు ఇష్ట దైవంగా. ఇలావేల్పు గా కొలుస్తారని అలాంటి ఆలయం సిద్దిపేట నిర్మించడం గొప్ప అదృష్టమని అన్నారు. కావున వచ్చే బోర్డు మీటింగ్ లో సిద్దిపేట లో వెంకటేశ్వర దేవాలయ నిర్మాణం కు ఆమోదం తెలిపి, మిరే ఆలయ నిర్మాణ పనుల శంకుస్థాపన కు ముఖ్యఅతిధిగా రావాల్సిందిగా కోరారు. అందుకు చైర్మన్ బి ఆర్ నాయుడు సానుకూలంగా స్పందించి వెంటనే చీఫ్ ఇంజనీర్ అధికారి, సంబంధిత అధికారులను పిలిచి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

## ఈనెల 14న జరుగు జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి, అనురాధ**

**సిద్దిపేట:** రాజీమార్గం రాజమార్గంసమయాన్ని డబ్బులను ఆదాచేసుకోవాలి కక్ష కారుణ్యాలతో ఏమీ సాధించలేము. రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లే లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది. కొట్టుకుంటే ఒకరే గెలుస్తారు రాజీ పడితే ఇద్దరు గెలుస్తారు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ 14-12-2024 నాడు జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ

# ధాన్యం కొనుగోలు రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలి

**సన్న రకం పండించిన 12 వేల 441 మంది రైతులకు బోనస్ క్రింద 38 కోట్ల 84 లక్షలు జమ**

**కొనిజర్లలోని ఐ.కె.పి. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం :** ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కొణిజర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్ఫాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు, తదితర వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 340 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 19 వేల మంది రైతుల నుంచి లక్షా 19 వేల 952 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, లక్షా 18 వేల 220 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లులకు తరలించామని అన్నారు. జిల్లాలో మొత్తం 65 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొరకు గోడౌన్ స్థలం అందుబాటులో ఉందని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు మద్దతు ధర క్రింద మొత్తం 278 కోట్ల 29 లక్షలు చెల్లించాల్సి ఉండగా, ఇప్పటికి 181 కోట్లు 83 లక్షలు చెల్లించడం జరిగిందని అన్నారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. సన్న రకం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించిందని, ఖమ్మం జిల్లాలో సన్న రకం వడ్లు పండించిన 12 వేల 441 మంది రైతులకు బోనస్ క్రింద ఇప్పటి వరకు 38 కోట్ల 84 లక్షలు జమ చేశామని అదనపు కలెక్టర్ అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రతి వివరాలు రికార్డులో నమోదు చేస్తూ పకడ్బందీగా నిర్వహణ చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర, సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు రైతులకు సకాలంలో జమ అయ్యేలా చూడాలని అన్నారు. ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు అవసరమైన మేర టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ఏసీ రాజధాని,బస్సు లో 10% రాయితీ...ఆర్టీసీ డిఎం.



సత్తుపల్లి డిసెంబర్10 ప్రజా జ్యోతి.

ఏసి,రాజధాని బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు 10% రాయితీ ఇస్తూ, ప్రత్యేకమైన ఆఫర్ ప్రకటించినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు.రాజలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ విసి సజ్జనార్ ఆదేశానుసారం,ఈ నెల 31 వరకు ప్రత్యేక ఆఫర్ ఉంటుందని ఆమె తెలిపారు. సత్తుపల్లి నుండి ఎంజీబీఎస్ 690 రూపాయలు చార్జీ ఉండగా, 10% రాయితీతో 630 రూపాయలు ఉంటుందని అన్నారు. అదేవిధంగా సత్తుపల్లి నుండి బిహెచ్ఇఎల్ 730 రూపాయలు ఉండగా 10% రాయితీతో 670 రూపాయలు ఛార్జి ఉంటుందని, ఇలాంటి అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకొని, ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. మరిన్ని వివరాలకు 995922 5990 ను సంప్రదించాలని కోరారు.

# డిసిసిబి డైరెక్టర్ ను పరామర్శించిన డాక్టర్ మట్టా



సత్తుపల్లి డిసెంబర్10 ప్రజా జ్యోతి.

డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య ప్రమాదవశాత్తు గాయపడగా, మంగళవారం విషయం తెలుసుకున్న రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని జాగ్రత్తగా ఉండాలని పలు,సూచనలు సలహాలు అందజేశారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కమల్ పాషా, కొల్లి నాగేశ్వరావు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు

# సిడిఎంఎ మున్సిపల్ కమిషనర్ ను కలిసిన ఎమ్మెల్యే...మట్టా.



సత్తుపల్లి డిసెంబర్10 ప్రజా జ్యోతి.

సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హైదరాబాదులోని లకిడికపూల్ లో సిడిఎంఎ మున్సిపల్ కమిషనర్ శ్రీదేవిని కలిశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మున్సిపాలిటీ దినదిన అభివృద్ధి చెందుతుంది కాబట్టి,మున్సిపాలిటీకి 30 మంది శానిటరీ సిబ్బంది అవసరమన్నది ఏర్పాటు చేయగలరని ఆమెకు విన్నవించారు. అదేవిధంగా సత్తుపల్లి ని అభివృద్ధి చేయడానికి పలు విషయాలపై , సమస్యలపై ఆమెతో చర్చించారు.

# నియోజకవర్గ ఇన్చార్జి లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

ప్రజా జ్యోతి ఆర్సీ మధిర

తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు మధిరలో బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగినది. ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకుంటూ తెలంగాణ అస్తిత్వానికి ప్రత్యేకగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నాము .ఈ కార్యక్రమంలో చింతకాని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య ఎరుపాలెం మండల అధ్యక్షులు పంభి సాంబశివరావు ఉద్యమ నాయకులు గడ్డం భద్రయ్య మధిర మాజీ మార్కెట్ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు మధిర పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు చింతకాని మండల కార్యదర్శి వెంకట రామారావు వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు మాజీ రైతుబంధు కన్వీనర్ చావా వేణు మాజీ వైస్ ప్రెసిడెంట్ డోకుపర్తి సత్యంబాబు కౌన్సిలర్ వై అప్పారావు వంకాయలపాటి నాగేశ్వరరావు ఆళ్ల నాగబాబు కటికల సత్యనారాయణ రెడ్డి ఉమామహేశ్వర్ రెడ్డి వేల్పుల శ్రీనివాసరావు



పరిస శ్రీనివాసరావు మోష వేల్పుల శివ రమేష్ సురేషు జగన్నాథ చారి నాగులవంచ రామారావు పట్టాభిరామ శర్మ మదర్ కందుకూరి నాగబాబు తిమోతి గోపి చీదిరాల రాంబాబు సత్యనారాయణ తదితరులు బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల ప్రతిభా కళాశాలను సందర్శించిన గురుకులం అధికారి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రఘునాథపాలెం:స్థానిక గిరిజన గురుకుల ప్రతిభా కళాశాలను గురుకులం హెడ్ ఆఫీస్ నుండి ఓ ఎస్ డి(ఆపరేషన్స్) ఎం శ్రీనివాసరెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ మల్లెల బాలస్వామి స్వాగతం పలికిన అనంతరం ఐఐటి నీట్ కోచింగ్ లో ఉన్న విద్యార్థులను తరగతి గదిలోనే సమావేశమై అన్ని సబ్జెక్టులలో గల సందేహాలను కళాశాలలో అందుబాటులో ఉన్న అనుభవజ్ఞులైన అధ్యాపకులచే నివృత్తి చేసుకుంటూ, కష్టపడే తత్వాన్ని అలవర్చుకుంటూ, మంచి ఫలితాలను రాబట్టాలని విద్యార్థులకు బోధించారు. ఆ తర్వాత హాస్టల్లోనే విద్యార్థులతో కలిసి భోజనం చేసి, పెరిగిన డైట్ చార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని, స్టోర్ గదిలో సరుకులను పరిశీలించి నాణ్యంగా ఉండేటట్లు దిగుమతి అయ్యే ముందే చూసుకోవాలని డిప్యూటీ వార్డెన్ కి సూచనలు ఇచ్చారు. డైనింగ్ హాల్ లో అర్ ఓ ప్లాంట్ పనితనం గురించి తెలుసుకుని వంట మనుషులకు తగు సూచనలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులు, ఆధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యా సంవత్సరంలో 100% ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మల్లెల బాలస్వామి, వైస్ ప్రిన్సిపాల్ మిట్టపల్లి నరసింహారావు, సీనియర్ అధ్యాపకులు, ఉపాధ్యాయులు మరియు







# హాస్టల్ ను సందర్శించిన ఓ బిసి వైస్ చైర్మన్ హారిక నాయుడు

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి

మంగళవారం భద్రాచలం జిల్లా అశ్వరావుపేట మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ హాస్టల్ ను తెలంగాణ ఓబిసి వైస్ చైర్మన్ హారిక నాయుడు సందర్శించారు. వంట రూములను,భోజనశాల రూములను పరిశీలించారు. తదనంతరం ఆమె పిల్లలతో హాస్టల్లో ని వసతులు, నీటి సమస్య, భోజనం ఎలా ఉన్నవి. అడిగి తెలుసుకున్నారు. ఒకవేళ మీకు ఇబ్బందులు కలిగినచో మీరు ధైర్యంగా నాతో మాట్లాడవచ్చునని నా సెల్ నెంబరు మీకు ఇస్తున్నాను రాసుకోండి అని బ్లాక్ బోర్డ్ పై ఆమె సెల్ నెంబరు వ్రాశారు.స్కూల్ ప్రిన్సిపల్, టీచర్లతో మాట్లాడుతూ నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా పిల్లలకు మంచి గా పాటలు చెప్పాలని









పిల్లలను మంచి అభివృద్ధి బాటలో నడపాలని ఆమె సూచనలు ఇచ్చారు. తదనంతరం పిల్లలతో కలిసి ఆమె భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి స్కూల్ కి బ్రెయిన్ ఫీడ్ వారి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఇండియా స్థాయి లో మోస్ట్ ఇన్ స్పైయరింగ్ స్కూల్స్ విభాగం లో ఖమ్మం త్రివేణి స్కూల్ కి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు సాధించింది . హెచ్ ఐ సి సి లో జరిగిన ఈ కార్యక్రమం లో త్రివేణి స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ కె స్వప్న ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ లో జరిగిన అభినందన కార్యక్రమం లో త్రివేణి స్కూల్ అధినేత డా వీరేంద్ర చౌదరి డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు , సి ఆర్ ఓ మురళీ కృష్ణ స్కూల్ ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ లు అభినందనలు తెలియ చేసారు. ఈ సందర్భంగా డా వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ విద్యార్థి జీవితం లో ప్రాథమిక అభ్యసన దశ చాలా ముఖ్యమైనదని ఈ దశలో భాషా నైపుణ్యాలు సృజనాత్మకత వ్యక్తిత్వ అభివృద్ధి మౌలిక విలువలు, సామాజిక అవగాహన తో కూడిన ఆడుతూ నేర్చుకోవటం అనే విధానం లో త్రివేణి విద్యార్థులకు తర్ఫీదు ఇస్తామని ఈ సందర్భం గా త్రివేణి స్కూల్ కి ఈ అవార్డు వచ్చినందుకు సంతోషం గా ఉందని ఉపాధ్యాయులకు బోధనేతర సిబ్బంది కి అభినందనలు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ




వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లైంగిక దాడి ఘటన పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**-వీరా నారీమణుల ఆశయ సాధన సమితి డిమాండ్**




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మండల కేంద్రమైన రఘునాథపాలెం లో గల ఓ గ్రామంలో ఒంటరి మహిళపై లైంగిక దాడికి పాల్పడిన నిందితునిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి బి. జ్యోతి , లీగల్ అడ్వైజర్ షేక్ .నజీమా లు డిమాండ్ చేశారు . మంగళవారం సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ఒంటరిగా ఉన్న మహిళపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుని వెంటనే అరెస్టు చేసి, అట్రాసిటీ నమోదు చేయాలని కోరారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పేర్కొన్నారు. బాధిత మహిళకు ప్రభుత్వ మే పూర్తిగా ఆదుకోవాలని , కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో తమ సమితి ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో సమితి నాయకులు చందు, విజయలక్ష్మి, ఝాన్సీ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులు తుమ్మల, పొంగులేటి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసిన ఎమ్మెల్యే..మట్టా

**-నియోజకవర్గ అభివృద్ధికి పలువురు మంత్రులను కలిసిన ఎమ్మెల్యే..మట్టా.**







సత్తుపల్లి డిసెంబర్10 ప్రజా జ్యోతి.

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మంగళవారం హైదరాబాదులోని సచివాలయంలో,వారి కార్యాలయాలలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలు,అభివృద్ధి పనుల గురించి వారికి తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కావాలని, ఇటీవల ప్రారంభం అయిన ఇందిరమ్మండ్లను సత్తుపల్లి కి ఎక్కువగా కేటాయించాలని, గతంలో పేద ప్రజలకు అన్యాయం జరిగిందని, వారికి న్యాయం చేయాలంటే ఇందిరమ్మ ఇండ్లు కచ్చితంగా కావాలని, రైతులు అనేక సమస్యలతో పొలాల్లోకి వెళ్లాలంటే రహదారులు లేక ఇబ్బంది పడుతున్నారని,వారికి రోడ్లు సౌకర్యాలు ఇంకా మెరుగుగా ఉండాలని, ఆయా శాఖ మంత్రులను కలిసి నియోజకవర్గ సమస్యలను విన్నవించి అభివృద్ధికి సహాయపడదంటూ ,వారిని వేడుకొన్నారు. ఆమె వెంట మదర్ తెరిసా కళాశాల అధినేత చలసాని సాంబశివరావు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు లు ఉన్నారు.

# ఇది స్నేహమంటే

**-తోటి స్నేహితునికి ఆర్థిక సహాయం అందించిన పూర్వ విద్యార్థులు**



కల్లూరు డిసెంబర్ 10(ప్రజా జ్యోతి):

2002–03 సంవత్సరంలో చంద్రుపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు స్నేహమంటే ఇదే అని నిరూపించుకున్నారు.తోటి మిత్రుని కోల్పోయామని బాధతో వారి కుటుంబ పరిస్థితి గమనించిన స్నేహితులు ఆపదలో ఉన్నప్పుడు సహాయం చేయాలని సంకల్పంతో ఒక గ్రూపు తయారు చేసి తమకు తోచినంత సహాయం అందించి కొంత డబ్బు సమకూర్చి మంగళవారం చంద్రుపట్ల గ్రామానికి చెందిన పోతురాజు బాలకృష్ణ ఇటీవల మరణించగా మాగంటి రాజశేఖర్ ముళ్ళపాటి నరేష్ వారి ఇంటికి వెళ్లి అతని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.అతని తల్లి నాగమ్మకి రూ.5వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అంతే కాకుండా ఇటీవల అదే బ్యాచ్ కి చెందిన మరొక వ్యక్తి చనిపోగా వారికి కూడా ఆర్థిక సహాయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. మిత్రులందరి సహకారంతో ముందు ముందు ఇంకెన్నో కార్యక్రమాలు చేయాలని సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నామని వారు తెలియజేశారు.తోటి స్నేహితునికి చేసిన సహాయాన్ని చూసి చుట్టుపక్కల వారందరూ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాగంటి రాజశేఖర్,ముల్లపాటి నరేష్ పాల్గొన్నారు.

# ఈ నెల 12న ఎస్సీ వర్గీకరణపై ఏక సభ్య కమీషన్ బహిరంగ విచారణ

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ఉమ్మడి జిల్లా పరిధిలో ఖమ్మంలో నిర్వహించు బహిరంగ విచారణలో ఎస్సీ కుల సంఘ ప్రతినిధులు పాల్గొని వినతులు సమర్పించాలి**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమీషన్ ఈనెల 12న (గురువారం) ఖమ్మం జిల్లాకు విచ్చేసి షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణపై బహిరంగ విచారణ చేయనున్నారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో డిసెంబర్ 12న ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు విచారణ కమీషన్ డా. జస్టిస్ షమీమ్ అఖ్తర్ బహిరంగ విచారణ నిర్వహించనున్నట్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా (ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా)లోని షెడ్యూల్డ్ కులాల సంఘ నాయకులు అధిక సంఖ్యలో హాజరై వినతులను అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సిపిఎం పాలేరు డివిజన్ మహాసభలను జయప్రదం చేయండి

-సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజు




పాలేరు డిసెంబర్10 ప్రజా జ్యోతి

ఈ నెల 12వ ఖమ్మం రూరల్ మండలం లోని ఎదులాపురం గ్రామంలో జరిగే సిపిఎం పాలేరు డివిజన్ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ (రాజు) మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మహాసభలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ రావు , జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండి రమేష్, బుగ్గవీటి సరళ పాల్గొంటున్నారని. కావున డివిజన్ మహాసభకు ఎంపికైన ప్రతినిధులు, తప్పకుండా ఎర్ర చొక్కాలు, మహిళలు ఎర్ర చీరలు ధరించి గురువారం ఉదయం 9 గంటలకు సమయపాలన పాటించి ఎదులాపురం గ్రామానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.

# కర్ణాటక మాజీ సీఎం ఎస్.ఎం.కృష్ణ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు ఎస్.ఎం.కృష్ణ మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విచారం వ్యక్తం చేస్తూ మంగళవారం ఒక సంతాప ప్రకటన విడుదల చేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, మంగళవారం తెల్లవారుజామున బెంగళూరులోని తన స్వగృహంలో ఎస్.ఎం.కృష్ణ తుదిశ్వాస విడిచారు. 15వ లోక్‌సభలో నామ టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్న సమయంలో ఎస్.ఎం.కృష్ణ విదేశాంగ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారని, నాడు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించిన పలు సమస్యల పరిష్కారానికి ఆయనతో చర్చించిన విషయాన్ని నామ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేసిన క్రమశిక్షణ గల నాయకుడిగా, ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, గవర్నర్‌గా వివిధ హోదాల్లో ఎస్.ఎం.కృష్ణ చేసిన సేవలు చిరస్మరణీయమైనవని ఆయన ప్రశంసించారు. ఎస్.ఎం.కృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రజా సేవకు అంకితమై జీవితాంతం ప్రజల కోసం కృషి చేసిన వ్యక్తి ఎస్.ఎం.కృష్ణ మృతి రాజకీయ రంగానికి తీరని లోటు అని నామ పేర్కొన్నారు.

# సత్తుపల్లి లో జరుగు మహాసభలను జయప్రద చేయండి

-ఖమ్మం జిల్లా సిపిఎం కమిటీ సభ్యులు: చలమాల విఠల్ రావు




పెనుబల్లి, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి):

పెనుబల్లి మండల కేంద్రంలోని స్థానిక చలమాల సూర్యనారాయణ భవనంలో మంగళవారం సిపిఎం మండల కమిటీ సమావేశం కండే సత్యం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విటల్ రావు మాట్లాడుతూ డిసెంబర్ 18, 19 తేదీల్లో సత్తుపల్లి పట్టణంలో 500 మంది ప్రతినిధులతో జరుగుతున్న మహాసభలను జయప్రదం చేయాలని, మహాసభల ప్రారంభం సూచకగా ప్రదర్శన వెయ్యి మందితో ఉంటుందని, సిపిఎం అగ్ర నాయకులు సభ్యులు బి.వి. రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్ రావు, ఎస్. వీరయ్య, ఇతర నాయకత్వం హాజరవుతున్నారని, ఈ మహాసభలో రానున్న కాలంలో చేయవలసిన పోరాటాలను రూపకల్పన చేయుటకు, ఖమ్మం జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పలు తీర్మానాలను ప్రవేశ పెడుతూ, మహాసభలు ఉత్సవపూర్తమైన వాతావరణంలో జరుగుతాయని, ఈ మహాసభలు జయప్రదం కోసం గ్రామ గ్రామాన సభలు నిర్వహిస్తున్నామని, మైకు ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నామని, సభ ప్రాంగణాన్ని ముస్తాబు చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, మండల నాయకులు నల్లమల్ల అరుణ ప్రతాప్, తడిక మల్ల చిరంజీవి, మిట్టపల్లి నాగమణి, చిమట విశ్వనాథం, కలకోట అప్పారావు, భూక్య ప్రసాద్, పోటు రాజారావు, రాజునేని మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మధిర ఆర్సి ప్రజా జ్యోతి









మంగళవారం మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కసిఫార్సుతో మంజూరైన చెక్కులను మధిర పట్టణ, మండల గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మూడు లక్షల రూపాయల విలువ గల చెక్కులను ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య పట్టణ కాంగ్రెస్ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు, బొల్లెద్దు రాజేంద్ర, కోట నాగరాజు, కోట డేవిడ్, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి వివిధ హోదాలలోని పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హెల్త్ వర్కర్ల అక్రమ అరెస్టు ల పై రఘునాథపాలెం వద్ద నిరసన

రఘునాథపాలెం ప్రజా జ్యోతి



హెల్త్ వర్కర్ల అక్రమ అరెస్టు ల పై రఘునాథపాలెం తాసిల్దార్ కార్యాలయం ఎదుట సర్కిల్ నందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎస్.నవీన్ రెడ్డి మాట్లాడుతూ శాంతియుత పద్ధతులలో తమ సమస్యలు తెలిపేందుకు హైదరాబాద్ వెళ్లే ఆశ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం పై వారు మండిపడ్డారు. రఘునాథపాలెం మండల పరిధిలో ఆశ వర్కర్ల ఇల్లు చుట్టూ పోలీసులు జీవులను చెక్కర్లు కొట్టిచ్చి వారిని, వారి కుటుంబాలను భయభ్రాంతులకు గురి చేయటం సరేంది కాదన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు సమాయాత్త మవుతున్న నేపథ్యంలో ఆరోగ్య సేవలు అందించే హెల్త్ వర్క్ లను అరెస్ట్ చేయడం సిగ్గుచేటు అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆశా వర్కర్ల వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని అభయహస్తం మేనిఫెస్టో పేజీ నెంబర్ 26లో హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలకు సేవలందించే ఆశా వర్కర్లకు నిరసించే హక్కు లేదా అని.. సమస్యలు పరిష్కరించాలని అడిగే స్వేచ్ఛ లేదా అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జల్లారపు మంగ, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కూచిపూడి నరేష్, హెల్త్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు విజయ,అరుణ,దనమ్మ, సలోమి, అన్నూర్య, సావిత్రి, బెబి తదితరులు పాల్గొన్నారు.

# ధైర్యమే విజయానికి తొలిమెట్టు

**-హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ జనరల్ మేనేజర్ వెంకన్న నాయక్.**







**పాలేరు డిసెంబర్10 ప్రజా జ్యోతి**

విద్యార్థుల విజయానికి ధైర్యమే తొలిమెట్టని, ఎలాంటి అవాంతరాలు ఎదురైనా పట్టు విడవకుండా ప్రయత్నిస్తే విజయం తప్పకుండా సొంతమవుతుందని హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్ట్ జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్న నాయక్ వివరించారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూసుమంచి నందు విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గార్ల మండలంలో అత్యంత పేద కుటుంబంలో జన్మించిన తాను ధైర్యంతోనే ఒక్కొక్క అడుగు వేసుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగానని, ఈరోజు ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ గా పనిచేస్తున్నట్లు తెలిపారు.ఇంగ్లీష్ మీడియం లో చదివే విద్యార్థులు భయపడకుండా ఇంగ్లీష్ ను ఎదుర్కోవాలని వివరించారు. ఆ ధైర్యమే జీవితంలో ఎదగడానికి సహకరిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా విమానయాన శాఖ లో మరియు ఎయిర్ పోర్టులో ఉండే ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. ప్రతినెల తన వేతనంలో 30% ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను కలిసి వారితో మాట్లాడేందుకు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. రెండు గంటల పాటు విద్యార్థులకు జీవిత లక్ష్యాల గురించి, వాటిని చేరుకోవడానికి చేయాల్సిన కృషి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు .విక్రమ్ రెడ్డి ,ఉపాధ్యాయులు రాజ శేఖర్, నాగేశ్వరరావు ,స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.


# ఏరుగట్ల రైతుల సమస్యను పరిష్కరించిన ఆర్డీవో కి కృతజ్ఞతలు

**-నంబూరి రామలింగేశ్వరరావు ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్**

**కల్లూరు డిసెంబర్ 10(ప్రజా జ్యోతి):**

గత 45 రోజుల నుండి మూడు కల్లాల్లో సుమారు 30 లారీల వరి ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కోసం ఎదురుచూస్తున్న రైతుల సమస్యను భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డికి ఏరుగట్ల రైతులు సమస్యను వివరించగా పొంగులేటి సూచన మేరకు జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్,ఆర్ డి ఓ అధికారుల దృష్టికి తెలిపి ఏరుగట్ల రైతుల సమస్యను,కల్లాల్లో మగ్గుతున్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేయగా కాలయాపన జరుగుతూ వచ్చింది. మంగళవారం ఏరుగట్ల రైతులను తీసుకెళ్లి ఆర్డిఓ ని కలవగా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ తో ఆర్డిఓ మాట్లాడి రేపటి నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.నియోజకవర్గంలోని కొంతమంది నాయకులు వారి స్వార్థం కోసం రైతులను ఇబ్బంది పెడుతున్నారు.ఏరుగట్లలోనే కాదు ఈ సమస్య నియోజకవర్గ వ్యాప్తంగా చాలా చోట్ల రైతులను వారి చెప్పు చేతల్లో పెట్టుకోవాలని కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు కాకుండా చేస్తున్నారు.చాలా మండలాల్లో ధాన్యం రాశులకొద్దీ ఉంది వాతావరణం ఎప్పుడు ఎలా మారుతుందో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు.రైతు రాజ్యం అనీ చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆఖరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు పెనుబల్లి మండల అధ్యక్షుడు బొర్రా నరసింహారావు కల్లూరు మండల ప్రధాన కార్యదర్శి పుల్లారావు కల్లూరు మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు నరసింహారావు ఏరుగట్ల రైతులు పాల్గొన్నారు.





## పానుగంటి సుధాకర్ అధ్యక్షతన ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం




**ఖమ్మం ప్రతి ప్రజా జ్యోతి**

సమతా సైనిక్ దళ్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ పాపగంటి సుధాకర్ అధ్యక్షతన ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు జరిగినది సుధాకర్ మాట్లాడుతూ సమతా సైనిక్ దళ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ ఏసు పోగు నాగేశ్వరావు సమతా సైనిక్ దళ్లో ది.24/9/1993 నుండి24/9/2024 వరకు సమతా సైనిక్ దల్ జాతీయ కమిటీ ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన సంస్థలోనే పనిచేస్తున్నాడు ఒక నిబద్ధత గల నాయకుడిగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాడు ఎన్నోసార్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వర్ధంతి సందర్భంగా పేదల కి అన్నదానము పాలాభిషేక కార్యక్రమాలు చేసిశాడు అలాంటి నాయకుడు మీద మేకల విజయలక్ష్మి తప్పుడు ఆరోపణలు చేసినది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ ఏసు పోగు నాగేశ్వరరావు ని సస్పెండ్ చేస్తున్నానని బ్లాక్మెయిల్ చేస్తూ మీడియాలో ప్రచారం చేస్తుంది. ఒక అధ్యక్షుని సస్పెండ్ చేయాలంటే జాతీయ కోర్ కమిటీ నిర్ణయం తీసుకుంటుంది అలాంటి నిర్ణయాలు కూడా తెలియని సంస్థల్లో సౌత్ ఇండియా ఇన్చార్జిగా పనిచేస్తుందని బాధాకరంగా ఉన్నది కొందరు అరాచక శక్తులతో పనిచేస్తూ గత కొంతకాలం హైదరాబాదు నగరంలో ఉంటూ కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న అని చెప్తూ ప్రచారం చేసుకుంటూ తన మనుగడ సాగించుకుంటూ మరియు చందాలు వసూలు చేసుకుంటూ జీవనం గడుపుకుంటుంది. నిజాయితీగల నాయకుడు జాతీయ కమిటీ అధ్యక్ష పదవి ఇస్తే నేను ఇస్తున్నానని ప్రచారం చేసుకుంటూ వెళుతుంది ఇలాంటి సంఘటనలు మరల రిపీట్ కాకుండా జాతీయ కమిటీ తగు నిర్ణయం తీసుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జాతీయ కమిటీకి మీడియా ద్వారా తెలియపరుస్తున్నాను జై భీమ్ జై భారత్ జై సమతా సైనిక్ దళ్ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న సమతా సైనికుల తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ ఎం సైదులు, సమతా సైనిక ఖమ్మం జిల్లా నాయకులు ఈ పిచ్చయ్య, సమతా సైనిక ఖమ్మం జిల్లా మహిళా నాయకురాలు, ఖమ్మం జిల్లా సభ్యులు పాల్గొని నాగేశ్వరరావు మీద వచ్చిన ఆరోపణలు ఖండిస్తున్న పత్రికా ముఖంగా తెలియపరిచినారు.


## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన ఆర్డిఓ




**కల్లూరు డిసెంబర్ 10(ప్రజా జ్యోతి):**

కల్లూరు ఆర్డీవో రాజేందర్ ఇందిరమ్మ ఇళ్ల సర్వేని మంగళవారం పరిశీలించారు. మండల పరిధిలోని పేరువంచ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు కోసం లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా వాటిని పరిశీలించారు. లబ్ధిదారులకు ప్రస్తుతం ఉన్న ఇల్లు, స్థలానికి సంబంధించిన ప్రదేశాన్ని ఫోటోలు తీసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాప్ లో అప్లోడ్ చేశామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, గ్రామ కార్యదర్శి,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


# కోనసీమ జిల్లాలో కాల్వలోకి దూసుకెళ్లిన కారు ముగ్గురు మృతి



అమరావతి: డిసెంబర్ 10 ప్రజా జ్యోతి.

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది, పి గన్నవరం మండలం ఊడిమూడి చింతవారిపేట వద్ద అదు పుతప్పి కారు కాలువలో దూసుకెళ్లడంతో ముగ్గురు మృతి చెందారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ౌ% నేలపూడి విజయ్ కుమార్ అనే వ్యక్తి తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి కారులో విశాఖఫట్నం నుంచి పి గన్నవరంలోని పోతవరం వెళ్తున్న క్రమంలో ఊడి మూడి శివారులోని చింతావారి పేట గ్రామ సమీపంలోకి రాగానే పొగ మంచుతో రోడ్డు కనిపించక కారు అదుపుతప్పి కాలువ లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో భార్య, ఇద్దరు పిల్లలు మృతి చెందగా భర్త బ్రతికి బయటపడ్డాడు, అయితే ప్రమాద సమయంలో విజయ భాస్కర్ భార్య ఉమా, కారు డ్రైవింగ్ చేస్తున్నట్టు సమాచారం. గ్రామస్థుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఏపీకి త్వరలో కొత్త డీజీపీ !




అమరావతి: డిసెంబర్ 10 ప్రజా జ్యోతి.

కొత్త ఏడాదిలో ఆంధ్రప్రదేశ్‌కు కొత్త డీజీపీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుత డీజీపీ ద్వారకా తిరుమల రావు ఏడాది చివరిలో రిటైర్ కానున్నారు. ఆయన పదవికాలం పొడిగించే అవకాశం లేదని తెలుస్తోంది. ఇప్పటి వరకూ చీఫ్ సెక్రటరీ పదవీ కాలం పొడిగించేవారు కానీ డీజీపీ పదవి కాలాన్ని పొడిగించిన సందర్భాలు లేవు. ద్వారకా తిరుమలరావు పదవి కాలం పొడిగింపునకు చంద్రబాబు ప్రయత్నం చేస్తారా మరొకరికి చాన్సిస్తారా అన్నది త్వరలో తెలియనుంది. ఇప్పటికే ఆయన రిటైర్మెంట్ డేట్ పై సీఎఫ్ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం ఉన్న ఐపీఎస్ అధికారుల్లో అత్యంత సీనియర్ ద్వారకా తిరుమలరావు, ఎన్నికల సంఘం ఎన్నికల సమయంలో రాజేంద్రనాథ్ రెడ్డిని డీజీపీగా తప్పించింది.నిజానికి ఆయన సీనియార్టీలో టాప్ టెన్ లో లేరు.కానీ జగన్ రెడ్డి మనోజ్ అనుకుని ఆయనకు అందలం ఎక్కించారు. ఎన్నికల సమయంలో ఈసీ ఆయనను తప్పించి సీనియర్టీలో మొదటిస్థానంలో ఉన్న ద్వారకా తిరుమలరావును కూడా కాదని హరీష్ కుమార్ గుప్తాకు చాన్సిచ్చింది. ప్రభుత్వం ఏర్పడిన తరవాత కొన్నాళ్లు గుప్తానే డీజీపీగానే ఉన్నారు కానీ తర్వాత ద్వారకా తిరుమలరావుకు చాన్సిచ్చారు.చంద్రబాబు డీజీపీ విషయంలో నిబంధనల ప్రకారం వెళ్తారు. సీనియార్టీకి గౌరవం ఇస్తారు. అదేసమయంలో సమర్తత చూస్తారు. సీనియార్టీ ఉన్నా.. అంచనాలకు అనుగుణంగా పని చేస్తారని అనుకోకపోతే పదవి ఇవ్వరు. ద్వారకా తిరుమలరావు తర్వాత మళ్లీ హరీష్ గుప్తాకే చాన్స్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఎవరు డీజీపీగా ఉన్నా.. వైసీపీ హయాంలో సవాంగ్, రాజేంద్రనాథ్ రెడ్డి తరహాలో విచ్చలవిడిగా వ్యవహరించే అవకాశం మాత్రం ఉండదని గుర్తు చేస్తున్నారు.

# అవినీతి,అక్రమాలకు సత్తుపల్లి మున్సిపాలిటీ పనులు చేయకుండానే బిల్లులు డ్రా



**-అభివృద్ధి పేరుతో కోట్లు స్వాహా... విజిలెన్స్ విచారణ జరిపించాలి.**

**-బల్ల ఖరీదు రు.. 2300 కాగా రు.. 6300 ... బిల్..డ్రా.**

**-విలేకరుల సమావేశంలో ఏఎంసీ దోమ, గాదె, తోట సుజలా రాణి.**

సత్తుపల్లి డిసెంబర్10 ప్రజా జ్యోతి.

అవినీతి అక్రమాలకు సత్తుపల్లి మున్సిపాలిటీ పాల్పడుతుందని,పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నారావు అధ్యక్షతన మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజల రాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజలు కూర్చునేందుకు బల్లలు వేయకుండానే రు..9.5 లక్షల బిల్లు ఓ మహిళ పేరు మీదుగా డ్రా చేసుకున్నారు. గట్టిగా అడిగితే 150 బల్లలు మాత్రమే వేసి ఒక బల్ల ఖరీదు మార్కెట్లో 1700 నుంచి 2300 వరకు ఉండగా వీళ్ళు మాత్రం 6300 రూపాయలను డ్రా చేసుకున్నారు. ఎవరైనా పని పూర్తయిన తర్వాత ఎంబిల ద్వారా బిల్లు పెట్టుకుంటారు. కానీ అన్నిటికంటే వీరుద్దంగా ముందే డబ్బులు డ్రా చేసుకోవడం అవినీతికి జరిగిందంటానికి నిదర్శనం. మున్సిపాలిటీలో ఎవరు బిల్ చేశారని అడగగా,ప్రతి ఒక్కరు నాకు తెలియదు అని తప్పించుకుంటున్నారు. తామరచెరువు,వేశ్య కాంతల చెరువు,పార్కుల పేరుతో కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 10సంవత్సరాల్లో ఇస్టా రాజ్యంగా ప్రజా ధనాన్ని తినేసారని అన్నారు. ప్రశాంతంగా ఉన్న సత్తుపల్లి ని కూర్చునే బల్లలకు టిఆర్ఎస్ కలర్ వేసి,వాటిపైన శాసన సభ్యురాలు పేరు రాయటం గొడవలు రెచ్చగొట్టేందుకు ఈ కార్యక్రమాలు చేశారన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన వెల్ కమ్ సత్తుపల్లి,100 అడుగుల జాతీయ జెండా,అంబేద్కర్ కాస్య విగ్రహం,లవ్ సత్తుపల్లి వంటి వాటిలో కోట్లలో కుంభకోణం జరిగిందని అన్నారు. అడిగేవారు లేక ఇష్టరాజ్యంగా దోచుకున్నారని, ఇలాంటివి బిజెపి వాళ్ళకి కనపడవా, ఎందుకని అవినీతిపై వాళ్లు అడగట్లేదని, కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరకాలంలోనే ఎంతో అభివృద్ధి చేసి చూపిస్తే, మమ్మల్ని అడుగుతున్నారు తప్ప టిఆర్ఎస్ నాయకులు అడగట్లేదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యేను అబాస్ పాలు చేసేందుకు టిఆర్ఎస్, బిజెపి వాళ్లు ఒకటయ్యారని, ఏడాది కాలంలోనే రైతు కొనుగోలు కేంద్రాలు,రైతు రుణమాఫీ, గృహ జ్యోతి,500 కి గ్యాస్ రైతులకు బోనస్ 500 ఇలాంటి కార్యక్రమాలు ఆ నాయకులకు కనపడటం లేదా అన్నారు. పట్టణంలోని జవహర్ నగర్ లో ఇప్పటికి ట్రాక్టర్ ట్యాంకులతో నీటిని సరఫరా చేస్తున్నారని, వీధిలైట్లు కరెంటు స్తంభాలు లేక జనాలు ఇబ్బంది పడుతుంటే విద్యుత్ శాఖ వారికి చెల్లని చెక్కు ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. ఎమ్మెల్యే ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంతో ఉంటున్నారన్నారు. కరెంటు స్తంభాలు వేయటానికి డబ్బుల్లేనప్పుడు,వార్డుకు 10 లక్షలు అభివృద్ధి కింద ఎలా వచ్చాయి, ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారన్నారు. అభివృద్ధి విషయంలో మేమంతా ఓపెన్ ఛాలెంజ్ కు సిద్ధము. సంవత్సరకాలంలో ఇన్ని సంక్షేమ పథకాలు పెట్టిన వారు ఎవరైనా ఉన్న ఓపెన్ ఛాలెంజ్ కి సిద్ధమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మందపాటి పద్మజ్యోతి,కంటే నాగలక్ష్మి, నాగుల్ మీరా,జిల్లా కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి సుబ్బారావు,చల్లగుండ్ల కృష్ణయ్య,రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,గఫార్,కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి, మట్టా చెన్నారావు,రఫీ, గంద్ర విజయ్ సారధి రెడ్డి తదితరులు ఉన్నారు.

# కేంద్ర విమానయన శాఖ మంత్రిని కలిసిన ఎంపీ డా. కడియం కావ్య

డిసెంబర్ 10 ప్రజా జ్యోతి.

-మామునూరు ఎయిర్పోర్ట్ పనులు త్వరితగతిన ప్రారంభించాలని కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం అందజేసిన

-వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు గారిని న్యూఢిల్లీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మామునూరు ఎయిర్పోర్ట్ పనుల ప్రారంభం గురించి కేంద్ర మంత్రితో చర్చించారు. వరంగల్ మామూనూరు విమానాశ్రయం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని విమాన రాకపోకలు ప్రారంభించాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు. భవిష్యత్ అవసరాల కొరకు రెండేళ్లలో ఎయిర్ పోర్ట్ పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవలని కోరారు. రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత అంతటి ప్రాధాన్యం ఉన్న వరంగల్ ను రెండో రాజధానిగా డెవలప్ చేసేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 4వేల కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. ఇప్పటికే కుడా మాస్టర్ ప్లాన్ కు ఆమోదం.